Mon 16-Jan-06

ఆంధ్రజ్యోతి

# అమెరికాలో ఎన్ఆర్ఐ శరవణన్ దారుణ హత్య

హైదరాబాద్, జనవరి 16: ప్రవాస భారతీయుడు శరవణన్ ఆర్ సుబ్రమణియన్‌ను జనవరి 7న గుర్తు తెలియని దుండగులు జరిపిన తుపాకీ కాల్పుల్లో మరణించాడు. అర్లింగన్‌టన్‌లోని గ్యాస్ స్టేషన్‌ల్లో విధులు నిర్వహిస్తున్న శరవణన్‌ను దుండగులు రాత్రి ఏడుగంటలకు తలపై, కడుపులో కాల్చి చంపేశారు. హత్య జరగడానికి గల కారణాలు తెలియదు. ఈ ఘటనలో ఎం తమంది దుండగులు పాల్గొన్నది కూడా తెలియదు. ఈ ప్రాంతంలో శరవణన్‌కు బంధువులుగాని, స్నేహితులుగాని లేరు. అతని గురించి వివరాలు కూడా ఏవరికీ తెలియదు. అర్లింగ్‌టన్ పోలీసులు అతని సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అంతకుముందు అతను ని వసించిన ప్రాంతంలో విచారణ జరిపి హత్యకు గల కారణాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తు న్నారు.

హూస్టన్ లోని భారత కాన్సుల్ కార్యాలయం అధికారులు ఈ కేసు విచారణలో సహాయం చేయమని ఆ ప్రాంత ప్రవాస భారతీయుల నాయకుడు ప్రసాద్ తోటకూరను కోరారు. "తమిళనాడులోని మధురైలో ఉన్న శరవణన్ కుటుంబానికి సమాచారం అందించాము. తమ బిడ్డకు ఇలా జరిగిందంటే వారు నమ్మలేకపోతున్నారు. కనీసం అతని మృతదేహాన్ని చివరిసారిగా చూడాలని కూడా అతని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.." అని ప్రసాద్ చెప్పారు. అంత్యక్రియలు జరిపించడానికి మృతదేహాన్ని భారతదేశానికి పంపించమని వారు ప్రార్థిస్తున్నారని ఆయన తెలిపారు. ఇతర సభ్యుల సహకారంతో ఫార్మాలిటీస్ అన్నీ పూర్తిచేసి మృ తదేహాన్ని జనవరి 13న లుఫ్తానా ఎయిర్‌లైన్స్ విమానంలో భారత్‌కు పంపించామని ఆయన తెలియజేశారు.

శరవణన్ హత్యాస్థలాన్ని తాను సందర్శించానని, దుండగులు నగదు, విలువైన వస్తువుల జోలికి వెళ్లకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదని ప్రసాద్ అన్నారు. హత్య వెనుక ఉన్న మిస్టరీని తెలుసుకోవాలని ప్రవాస భారతీయులందరూ ఆందోళనతో ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. ఎన్నో ఆశలతో అమెరికాకు వచ్చిన యువకుడు అకారణంగా ఇలా హత్యకు గురికావడం చాలా దురదృష్టకరమని ఆయన బాధపడ్డారు. భారత కాన్సుల్ డిప్యూటీ జనరల్ కెజిఎం పిళ్లై కేసు విషయంలో ప్రసాద్ చూపిన చొరవను ప్రశంసించారు. హత్యకు గల కారణాలను త్వరితంగా పరిశోధించాలని అమెరికా ప్రభుత్వానికి లేఖ రాసామని ఆయన తెలిపారు. ప్రసాద్ తోటకూర మరికొందరితో కలసి వచ్చేవారం అర్లింగ్‌టన్ పోలీసులను కలిసి